## టెల్ అవీవ్‌పై యెమెన్ క్షిపణి దాడి

జెరూసలేం, డిసెంబర్ 21:పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య మొదలైన యుద్ధం క్రమంగా అనేక దేశాలకు విస్తరిస్తున్నది. గురువారం యెమెన్‌పై ఇజ్రాయెల్ దళాలు వైమానిక దాడులు చేయగా, బదులుగా శనివారం హౌతీ తిరుగుబాటుదారులు ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌పై ప్రొజెక్టైల్ క్షిపణిని ప్రయోగించారు. తాము విఫలమవటంతో 14 మందికి తీవ్ర గాయాలైనట్టు ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) ఒక ప్రకటనలో పేర్కొన్నది.


# కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

## శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:

16 Year's Experience

Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,

Ex:Telangana Marriage Bureau Association.

H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్

B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,

Whatsapp: 9866044439



| వధువు కావలెను | వరుడు కావలెను |
|---|---|
| ★రెడ్డి:26 Yrs, 6 Ft, B.Tech., MS, SWE, USA, 200K P/A, 100 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599 | ★ రెడ్డి:26 Yrs, 5'6", B.Tech, MS, USA, SWE, 140K P/A, 30 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. (Now in India) 9030315599 |
| ★రెడ్డి:26 Yrs, 5'9", M.Tech, IIT, Sr.Design Engineer, Bangalore, 27 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888 | ★రెడ్డి:25 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 15 Lakhs P/A, 15 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★క్షత్రియ:28 Yrs, 5'10", B.Tech, SWE, Hyd, 20 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229 | ★కాపు:24 Yrs, 5'5", B.Tech., SWE, 20 Lakhs, Well Settled గల వధువుకు వరుడు కావలెను. 9701960229 |
| ★కాపు:28 Yrs, 5'10", B.Tech., (NIT) SWE, Bangalore, 30 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444 | ★మున్నూరుకాపు:26 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444 |
| ★మున్నూరుకాపు:27 Yrs, 5'8", B.Tech, SWE, Hyd, 18 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★గౌడ్:24 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 21 Lakhs P/A గల వధువుకు వరుడు కావలెను. 9248064777 |
| ★గౌడ్:28 Yrs, 6 Ft, B.Tech, Own Business, Hyd, 100 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777 | ★యాదవ:25 Yrs, 5'4", B.Tech SWE, Hyd, 70,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999 |
| ★నాయీబ్రాహ్మణ్: 28 Yrs, 5'7", B.Tech, SWE, Hyd, 25 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★Caste No Bar:26 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 27 Lakhs P/A, Well Settled (Only Dauther) వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★హిందూ-మాల: 28 Yrs, 5'11', B.Tech., SWE, Hyd, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777 | ★Hindu-మాల: 27 Yrs, 5'3" B.Tech, Sr. Design Engineer, Bangalore, 20 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★ హిందూ-మాదిగ: 27 Yrs, 5'9", B.Tech, SWE, Hyd, 60,000/- PM గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229 | ★Hindu-మాదిగ: 26 Yrs, 5'4", M.Tech, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444 |
| ★ 2nd Match-రెడ్డి:34Yrs, 5'10", B.Tech., SWE, Hyd, 14 Lakhs P/A 10 Cr. ప్రాపర్టీ గల వరునికి వధువు కావలెను. 9030315599 | ★మున్నూరుకాపు-Caste No Bar-2nd Match: 38 Yrs, 5'3", MBA, SWE, Hyd, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599 |

### వేదికలు

★ ఫ్రీ*: అన్ని కులముల/మొదటి/రెండవ/లేటు...వధువు*/వరుల వివాహ సంబంధములకై మీ ఫొటో, బయోడేటా, మా వాట్సాప్ నెంబరు (9291503949)కు పంపించగలరు. ''మా సేవ'' మ్యారేజ్ బ్యూరో (Since 1998) Ph: 9291503949

★ Sri Shakti Ganesh Marriage Bureau. Events,Catering (ALL HINDU CASTES) Ph: 7095422426, 9705490653

### వధువు కావలెను

★CASTE NO BAR:46 Years, Divorced, 5'5", Finanacially Well Settled, Working in MNC, Monthly Salary Rs.1,50,000/- Looking Bride for Suitable decent Family. Direct: 9696756789

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-

9848077857


## ప్రభుత్వం డైవర్షన్ డ్రామా

**తెరమీదికి రోజుకో కొత్త అంశం**

**ప్రజల దృష్టి మళ్లించేందుకేనంటూ విశ్లేషకుల విమర్శలు**

హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రోజుకో కొత్త అంశాన్ని తెరమీదికి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇందుకు పలు ఉదాహరణలు కూడా ప్రత్యేకంగా చూపిస్తున్నారు.

- ఎన్నికలకు ముందు, అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులపై దుష్ప్రచారం చేశారు. కానీ ఏడాది కాలంగా తాము చేసిన అప్పులపై మాత్రం ఎక్కడా నోరు మెదపలేదు. తాజాగా తాము చేసిన అప్పు రూ. 1.27 లక్షల కోట్లుగా గురువారం ఒప్పుకున్నారు. దీని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు ఫార్ములా-ఈ కేసును తెరపైకి తెచ్చినట్టుగా విమర్శిస్తున్నారు. ఆ తర్వాత ఓఆర్ఆర్ టెండర్లలో అక్రమాలంటూ విచారణ పేరిట హడావుడి మొదలుపెట్టారు.
- భూ భారతి బిల్లులో లోపాలను బీఆర్ఎస్ ఎత్తి చూపింది. దీనిపై ప్రజల్లో చర్చ మొదలయ్యేసరికి అంశాన్ని పక్కదారి పట్టించేందుకు 'ఫోరెన్సిక్ ఆడిట్'ను తెరమీదికి తెచ్చిందని, ప్రభుత్వ భూములు కబ్జా చేశారంటూ హడావుడి మొదలుపెట్టిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.
- శనివారం రైతుభరోసా ఇష్యూ తెరపైకి వచ్చేసరికి మరోసారి డైవర్షన్ డ్రామా మొదలు పెట్టిందని చెబుతున్నారు. ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకు సందర్భం లేకపోయినా మరోసారి సినీ హీరో అల్లు అర్జున్ అంశాన్ని తెరపైకి తెచ్చిందని విమర్శిస్తున్నారు. ఇలా ప్రభుత్వంపై విమర్శలు వచ్చినప్పుడల్లా డైవర్షన్ ఇష్యూలను తెరపైకి తెస్తున్నదని మండిపడుతున్నారు.

## టీజీవో పూర్తి కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం(టీజీవో) పూర్తిస్థాయి కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. నాంపల్లిలోని టీజీవో భవన్‌లో శనివారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. టీజీవో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఏలూరి శ్రీనివాసరావు, ఏనుగుల సత్యనారాయణలను ఇప్పటికే ఎన్నుకున్న విషయం తెలిసిందే. అసోసియేట్ అధ్యక్షుడిగా బాగారి శ్యామ్, ఉపాధ్యక్షులుగా ఏ జగన్మోహన్‌రావు, ఎస్ సహదేవ్, మాచర్ల రామకృష్ణాగౌడ్, ఎస్ నరహరిరావు, డాక్టర్ మల్లేశం, దీపారెడ్డి సెక్రటరీలుగా ఏ పరమేశ్వర్‌రెడ్డి, శిరీష, కే శ్రీనివాస్‌రెడ్డి, టీ హరికృష్ణ, పీ శ్రీధర్, టీ సుజాత ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కే కిరణ్‌కుమార్, సురేశ్, పబ్లిసిటీ సెక్రటరీగా ఏ శ్రీనివాస్, సంతోష్‌కుమార్ సహా స్పోర్ట్స్, గేమ్స్, కల్చరల్ సెక్రటరీ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. యుద్ధప్రాతిపదిక పెండింగ్ బిల్లులను చెల్లించాలని, నాలుగు డీఏలను చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దుచేయాలని, ఈహెచ్ఎస్ పథకాన్ని అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఏఐ టెక్నాలజీతో గంటలోపే శ్రీవారి దర్శనం

**టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**

హైదరాబాద్, డిసెంబర్ 21 (నమస్తేతెలంగాణ): తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం ఇక సులువుగా మారనుంది. క్యూలైన్లలో గంటల తరబడి వేచి చూడాల్సిన పని లేకుండా కేవలం గంటలోపే దర్శనం పూర్తి కానుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో దర్శనాలు పూర్తి చేసేలా టీటీడీ అధికారులు సరికొత్త ప్రణాళికను సిద్ధం చేశారు. గురువారం నుంచి వారం రోజుల పాటు ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్టు ఎక్స్‌వేదికగా టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడు తెలిపారు. ఈ ప్రక్రియ విజయవంతమైతే ఈనెల 24న జరిగే పాలక మండలి సమావేశంలో ఆమోదం తెలపనున్నట్టు చెప్పారు.

మరిన్ని వార్తలు ntnews.comలో చూడగలరు


Advertorial

## RSVను అధిగమించి: అధిక ప్రమాదం ఉన్న రోగులకు సహాయం చేయడం



Dr. Suresh Panuganti
Pediatrician
Hyderabad

**RSV అంటే ఏమిటి?**

RSV (Respiratory Syncytial Virus) అనేది శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేసే అత్యంత వ్యాపించే వైరస్. ఇది చిన్న జలుబు లక్షణాల నుండి తీవ్రమైన బ్రాంకియోలిటిస్ మరియు న్యూమోనియా వంటి సమస్యలను కలిగిస్తుంది, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు మరియు రోగ నిరోధక శక్తి తగ్గిన వ్యక్తులను ప్రభావితం చేస్తుంది.

**RSV సీజనల్ వైరస్?**

RSV భారతదేశంలో సాధారణంగా సీజనల్ వైరస్. ఇది జూన్ నెలలో ప్రారంభమై శీతాకాలం వరకు కొనసాగుతుంది. అయితే, ఇది ప్రాంతీయ మార్పులతో ఉంటుంది. అధిక సీజన్లో, వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటూ ఇన్ఫెక్షన్ రేట్లు పెరుగుతాయి.

**RSV వల్ల తీవ్రమైన వ్యాధులు ఏర్పడే ప్రమాదం ఉన్నవారు ఎవరు?**

RSV వల్ల తీవ్రమైన వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉన్నవారు: • 6 నెలలలోపు శిశువులు, ముఖ్యంగా పూర్వకాలంలో పుట్టిన శిశువులు లేదా గుండె మరియు ఊపిరితిత్తుల సమస్యలతో ఉన్నవారు. • వృద్ధులు. • రోగ నిరోధక శక్తి తగ్గినవారు. •దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో ఉన్న వ్యక్తులు.

**శిశువులకు RSV వల్ల ఏమి సమస్యలు కలగవచ్చు?**

RSV 6 నెలల లోపు శిశువుల్లో తీవ్రమైన శ్వాసకోశ లక్షణాలను కలిగిస్తుంది, ప్రత్యేకంగా: • బ్రాంకియోలిటిస్ (ఊపిరితిత్తుల్లో చిన్న శ్వాసనాళాల ఇన్ఫ్లమేషన్). • న్యూమోనియా (లంగ్స్ ఇన్ఫెక్షన్).

**RSV యొక్క లక్షణాలు ఏమిటి?**

RSV ఇన్ఫెక్షన్ యొక్క లక్షణాలు: • దగ్గు మరియు ఊపిరాడకపోవడం. • శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. • జ్వరం. • ముక్కు కారడం. • ముఖ్యంగా చిన్న పిల్లలలో, బ్రాంకియోలిటిస్ మరియు న్యూమోనియా వంటి సమస్యలకు దారితీస్తుంది.

**RSVకి ఉన్న చికిత్సా మార్గాలు ఏమిటి?**

RSV కు ప్రత్యేకమైన యాంటీవైరల్ చికిత్స అందుబాటులో లేదు. చికిత్స ప్రధానంగా లక్షణాల నిర్వహణ మరియు సహాయక చర్యలపై ఆధారపడి ఉంటుంది: • ద్రవాలు, విశ్రాంతి మరియు తేమ గాలి అందించడం. • తీవ్రమైన కేసులలో, ఆక్సిజన్ అందించడం మరియు ఆస్పత్రిలో చికిత్స అవసరం కావచ్చు.

**RSVను ఎలా నివారించవచ్చు?**

RSV ను నివారించడానికి తీసుకోవాల్సిన ప్రధాన జాగ్రత్తలు: • శిశువులను తాకేముందు చేతులు శుభ్రం చేయడం. • జలుబు ఉన్న వ్యక్తులతో సన్నిహిత సంబంధం నివారించడం. • తరచుగా ఉపయోగించే ఉపరితలాలను శుభ్రపరచడం. • దగ్గడం లేదా తుమ్మేటప్పుడు నోరు మరియు ముక్కు కవర్ చేయడం వంటి రోగనిరోధక నైతికతలను పాటించడం. • అధిక ప్రమాదంలో ఉన్న శిశువులకు వైద్యుల సలహాతో ఇంజెక్టబుల్ మందులు ఇవ్వవచ్చు. • సాధారణ టీకా అందుబాటులో లేకపోయినా, ఇమ్యునోప్రోఫిలాక్టిక్ చికిత్స ద్వారా తీవ్రమైన RSV నుంచి రక్షణ పొందవచ్చు.

**"రక్షణ, నిరోధంతో ఊపిరితిత్తులను సురక్షితంగా ఉంచుకోండి: కలసికట్టుగా ఈరోజే RSVని అడ్డుకుందాం"**

*References:*
- Centers for Disease Control and Prevention (CDC). Respiratory Syncytial Virus Infection (RSV) Source.
- Dhanasekaran et al. (2020). Seasonal and Geographic Patterns of RSV Activity in Low- and Middle-Income Countries. PubMed.
- Mayo Clinic. RSV Risk Factors.
- Falsey AR, et al. (2005). Respiratory Syncytial Virus in Adults: Pathogenesis, Therapy, and Prevention. NEJM.
- American Lung Association. Respiratory Syncytial Virus (RSV)
- CDC. Treatments and Care for RSV
- WHO. RSV Prevention Strategies.

**Approval ID: IN-15587 Approval Date: 17/12/24 Expiry Date: 11/12/26**

**Disclaimer:** This article is for general awareness of the people and should not be construed as treatment advice. Please consult your doctor in case you have any symptoms or require further information/clarification. **This public awareness initiative is supported by AstraZeneca Pharma India Limited.**









